# బంగారు కళ్ళు • జి. కృష్ణ



కిటికీ పక్క మంచంలో పండుకుని కిటికీలో నుండి ఆకాశం వైపు చూస్తే చుక్కలు ఆ వేపు నుంచి కదిలిపోయి ఉన్నదద్దుల్లాగా కనిపించాయి నాగయ్యకు.

అత్త సత్తు కంచంలో అన్నం పెట్టి కారపు ముద్ద ఎత్తి విసిరేసింది. తింటే నోరంతా మంట. కొబ్బరి ఈనెల చీపురుతో పెడీపెడీ బాది వడమ తిప్పి విసిరేయడం పిల్ల పుల్లలు గుచ్చుకున్న వీపంతా మంట. ఈ బాధకు తోడు ఇంటి పక్క వాళ్ళు చూసిన పరాభవంగా కలిగిన అవమానం పన్నెండేళ్ళ వయసున్న గుండెలోనూ మంటే. ఇందుకు చేసిన తప్పిదం ఏం టయ్యా అంటే పాల కోసం ఏడుస్తున్న రవణను సముదాయించలేక పోవడం.

పుష్యమాసం. ఈదురు గాలి వీచింది. చాలీ చాలని పాత దుప్పటిని గుండెల పైకి లాక్కున్నాడు నాగయ్య.

అత్త మంచిదే గాని, ఈ మధ్యన ఒక్కోసారి ఎందుకో తిట్టి పారేస్తోంది. అత్త తిట్టినా, కొట్టినా రాఘవయ్య మామయ్యను జూస్తే ఎంతో హాయిగా ఉంటుంది. 'బువ్వ తిన్నావురా దొరా!' అంటాడు. దొరపోను నా తాత పేరంట! కుశాలగా ఉంటే ఎప్పుడూ అట్నే పిలుస్తాడు. పిలగాడు పుట్టినాక ఇట్టుంది కాని మొదట్లో అత్త మంచిదే! పాపం యాడ ఉన్నా ఎల్లమ్మంటే సరిగా చూసేవోళ్ళు లేరు గదా! అసలు రెండేళ్ళ రవణగాడు లేకుంటే నేనుండగల్నా? భలేగా నవ్వుతాడు! మల్లెపువ్వుల్లా పళ్ళు! బొమ్మలాగుంటాడు! నేగని లేకుంటే ఆడుకుంటాడా? మామయ్య ఇంకా రాలేదే? బస్తీకెళ్ళాడేమో? తోటలో ఆకులు కోయించిన తర్వాత బుట్టల్లో ఏసి [illegible] బండిలో ఎక్కించాడ్డా! అబ్బా! భలే ఆనందోట నాది—అనుకుంటూ నిద్ర పోయాడు.

ప్రొద్దున్నే లేచి బావి దగ్గర నుండి నీళ్ళు తెచ్చి కుండం నిండా పోసి పొయ్యి అంటించాడు నాగయ్య. అప్పటికిగాని కోటమ్మ లేవలేదు. ఆమె లేచిన తర్వాత గబుక్కున దబాణ బగ్గ నిద్దట్టుకుని, 'తోటకి బోతన్నా అత్తా' అని చెప్పి బయలుదేరాడు. అప్పటికే రాఘవయ్య తోటకి వెళ్ళాడు.

నాగయ్య ఇళ్ళు దాటి చేలకి అడ్డం పడ్డాడు. వెండి తెరల్లా మంచు తెరలు అంటుకుని ఉన్నాయి. మంచు బొట్లు జారి ఆకుల నిండా చిన్న చిన్న ముత్యాల్లా మెరుస్తుంటే, జారి చేలల్లో పచ్చి బంగారు రంగుల్లాంటి పువ్వులు మెరుస్తున్నాయి. పసుపుచేలు ఆకుపచ్చని రంగుతో నిండి పడుకున్నాయి.

ఉదయం అమ్మ ఒడిలాగా హాయిగా ఉంటుంది. ఈ పొలాలు పిల్లల్లాగా అమ్మ పొదిగిటిలో ఒదిగినట్లు ఉన్నాయని అనుకున్నాడు నాగయ్య.

"నిజంగా అమ్మ ఉంటే ఎంత బాగుండును? ముద్దు పెట్టుకుని తల పుణికే అమ్మ ఉంటే ఈ లోకంలో ఏమీ అక్కర్లేదు! నాకు అమ్మలేదు., బాబూ లేడు! దురదృష్టవంతుణ్ణి! నాకన్నా పిట్టలే నయ్యం! హాయిగా పేరం చేసి ఎగురుతుంటాయ్! అట్టాగ నేను తిరిగితే అత్త వాత పెట్టదూ! దుర్గమ్మ తల్లీ, నా అత్తకి చల్లని మనసు ఇవ్వు" అని మనసులో కోరుకున్నాడు నాగయ్య.

ఈ ఆలోచనలతో నడుస్తుండగా తోట రానే వచ్చింది.

కొన్ని తోటలు ఏమోగాని తమలపాకు తోట మాత్రం అన్య పురుషులు తొంగి చూడడానికి వీలు లేని అంతఃపురంలా ఉంటుంది. చుట్టూ కట్టిన ఎండిన అరిటాకు దళ్ళు 'కర్టెన్స్' లా ఉంటాయి. అవిసె చెట్లు, మునగ చెట్లు, నగిరకేసర చెట్లు, అంటి చెట్లు—వీటిని రక్షక భటులని అనుకోవచ్చు. ఏ చిలిపి చిరు గాలులు కన్నెరికపు రాలుగాయితనంగానీ, 'పెద్ద మనిషి' తరహా వేడి గాలులు వాటి నిట్టూర్పులు గాని అక్కడకు రావు. ఈ తోటలో ఉండే రాణులు ఎవరంటే—నిగనిగలాడే నవయౌవన పర్ణాలు ధరించిన ఉయాల లతాంగులు!

నాగయ్య తోటలోకి వెళ్ళాడు. అందులో [illegible] నచ్చిన భాగస్థులు నిచ్చెనలు వేసుకుని, జమ్ము అటకలతో అవిసెచెట్లకు తమలపాకు తీగలు కడుతున్నారు. కూలీలు 'ఇనపగోర్లు' తో ఆకులు గిల్లుతున్నారు. ఆ తోటలో ఉన్న పది పెడల్లో రాఘవయ్య భాగం రెండు పెడలు.

వాళ్ళ పెడం దగ్గరకు నాగయ్య వెళ్ళేటప్పటికి కొందరు పరిచయమైన పని మనుష్యులు కవటాకులు, తీగాకులు గిల్లుతున్నారు. వేరు వేరుగా కట్టలు కడుతున్నారు. రాఘవయ్య అజమాయిషీ చేస్తున్నాడు. నాగయ్యను చూడగానే ఆయన కన్నుల్లో ఆనందం మెరిసింది.

'రాగవయ్యగారూ. . . మీ అల్లుడొచ్చిండే. . . మీ. . . కంటే ఈయన భలే గట్టోడండి బాబు... మీరు కాని లేకుంటే. . . కూసే పన్నా వూపిరి పీల్చుకోనిస్తాడా? మనుషుల్ని తెగ సంపుతాడు బాబు'

కూలీ మనిషి నాగయ్యను చూస్తూ అన్నాడు.

మూతి మీద నవ్వుకున్నాడు రాఘవయ్య. నాగయ్య మొలతాడులో ఉన్న ఇనప గోరు తీసి చకచక కల్లు ఆకులు కోయనే కోశాడు మిగతా వాళ్ళు ముక్కు మీద వేలేసుకునేటట్లు.

'ఒట్టి అల్లుడేనా? గట్టి అల్లు డౌతాడా? చెప్పండి రాగవయ్యగారు.' ఇంకొకడు ప్రశ్నించాడు.

'చస్... నోరు మూసుకో... తిక్క ల్నాయాల... కూతు రేదిరా రాగవయ్యగోరికి. . . లేకుంటే అమ్మో. . . నాగయ్య అగుత్నాడ' ఇంకొకడు.

'అందుకే రత్తం. నా క్కోవం. . . ఇప్పు డెందు కేంటి. . . ఆ మాటలు పనిజేసే టప్పుడు . . . చుర చుర చూశాడు నాగయ్య అతని వైపు. అక్కడున్న వాళ్ళు ఒకరి మొఖాలు ఒకరు చూసుకుని గొల్లుమన్నారు.

'తోట... ఈయన్దే అయితే. . . ఇంగ జూడు నా సామిరంగ' ఇంకో మనిషి వంత పలికాడు.

అప్పటికే నాగయ్య సన్నబోయిన తీగల్ని తెంపుతూ పాలు చివరకు వెళ్ళాడు. నాగయ్య పనితనాన్ని అందరు గమనిస్తున్నారు.

'ఆడిక్కూడా భాగం లేకపోయిందా మరి. . . ఈ తోట్లో?' అన్నాడు రాఘవయ్య నాగయ్యను చూస్తూ యధాలాపంగా.

'ఆ. . . నిజంగా.' ఆశ్చర్యం వెలిబుచ్చాయి కొన్ని గొంతులు. అప్పుడు రాఘవయ్య ఆ ముఖాల్ని చూశాడు.

'అహఁ. . . అది కాదు యెంకట్రాయుడూ. ఆడికి కూడా బాధ్యతుంది గందా అని నా ఉద్దేశం అన్న మాట. . . అంతే.' అన్నాడు.

'ఓస్.. . ఇంతేనా?' అని వూపిరి పీల్చుకున్నాయి ఆశ్చర్యాన్ని వెలిబుచ్చిన గొంతులు. తమకి లేకపోతే ఎదుటి వాళ్ళకుకూడా ఏమీ ఉండకూడదనే ధోరణికి ప్రతిరూపాలు.

'సర్లేకాని రాగవయ్యా. నే నొకటి ఇన్నాను. మీ. . . ఆ డోళ్ళు, ఈ బిడ్డోణ్ణి... సరింగా సూడదంటగా: . .' చెవులో అన్నాడు రాఘవయ్య కంటే వయస్సులో పెద్దయిన వెంకట్రాయుడు.

'ఎవడన్నాడు నీతో— అదెప్పుడో కాని. . . ఇప్పుడు మాత్రం కాదులే. . . అయ్య ఒట్టి ఎనికి మాలిన కబుర్లు' ముఖంలో గంటు పెట్టుకుని అన్నాడు లోగొంతులో.

'అట్టయితే మంచిదేగా. . .' అన్నాడు వెంకట్రాయుడు, రాఘవయ్య ముఖంలోని భావాల కనిపెట్టి నాగయ్యను చూస్తూ.

'వీడు సాయాన నా పింతల్లి కూతురు కొడుకు. అమ్మ, అబ్బ సచ్చారు గామట్టి ఎవరూ లేక ఈడు న్నాడు గాని లేకపోతే ఉంటాడా? మా ఇంటిది రెండు సంవత్సరాలికి ముందు బాగానే సూసేది. ఈ మద్దెన్ ఈడంటే యెందుకో మరి మండి పోతంది. . . పైగా కొందరికి చిచ్చు బెట్టే సుక్కమ్మ మాట విని మరీ ఇద్దై పోతంది. . . దాని కత సూడాల'

బయటకు అందామనుకున్నాడు గాని లోలోపలే సమాధానం చెప్పుకొని వూరట పొందాడు.

## రచన

**రాయదగిన ప్రతిదీ రాయడం రచయిత లక్ష్యం కాదు. చదవడానికి యోగ్యమైన విధంగా రాయడంలో రచయితకు తృప్తి, ఆనందం ఉంటాయి.**

—చెస్టర్ ఫీల్డ్

★

రాఘవయ్య ముఖాన్ని చూసిన తరవాత ఇంక ఎవరూ మాట్లాడడానికి సాహసించ లేదు. అందరూ పనుల్లో మునిగి పోయారు.

అన్న మేళ్ళైంది. ఇంటి దగ్గర నుండి ఒక మనిషి కూలీలందరికీ అన్నాలు తెచ్చాడు. కొద్ది సేపైన తరవాత కోటమ్మ కూడా భర్తకు, నాగయ్యకు అన్నం తెచ్చింది. అన్నాలు తిని చుట్టలు, బీడీలు కాల్చుకుని కాసేపు కబుర్లు చెప్పుకున్న తరవాత యధాప్రకారంగా పనులు ప్రారంభం.

కోటమ్మ ఇంటికి వెళుతూ 'నాగులూ. మజ్జానం అణ్ణం మా అచ్చమ్మతో పంపుతా. తిన్నాక ఒక గంట సేపు పన్జేసి, మీ మామకి జెప్పి వచ్చెయ్. పిల్లోణ్ణి ఎత్తుకుంటే వూళ్ళోకి పోవాల యెచ్చాలకి అన్నది.

ఆఁ సస్తానే అలే అన్నాడు నాగయ్య.

మూడు గంటల తర్వాత ఇంటికి బయలుదేరాడు నాగయ్య. ఆ మనుగనాన నీరెండలో పొలాలు పచ్చని లాడుతున్నాయి. పసుపు చేలు విరివిరిగా పూలతో కలుసుకున్నాయంటే, పది చేలు పండంగా పండుతున్నాయి. బంగారు పూల కిరీటాలు పెట్టుకొని జనుపచేలు రాజును ప్రసాదిస్తుంటే, పొలం గట్ల మీద తాటి బోదెలపైన గువ్వలు వరగా లాడుతున్నాయి. పూత పూసిన తియ్య మామిడి గుమ్మ పైన కోయిలమ్మ గొంతు సవరించుకొంటూంటే, పాటకు అపశృతి లాగా తాడిచెట్లమీద కాకుల అరుపులు వినపడుతున్నాయి. అన్నీ గమనిస్తూ నాగయ్య ఇంటికి వచ్చాడు.

ఎదురుగా రెండేళ్ల రమణ బుడి బుడి అడుగులతో వచ్చి కాళ్ళకు అడ్డం పడ్డాడు. రమణను ఆప్యాయంగా ఎత్తుకొని, జేబులో భద్రంగా దాచిన రేగుపండ్లు ఇచ్చాడు. ఇంట్లోనుంచి అప్పుడే బయటకు వచ్చిన కోటమ్మ 'ఇంతాలిశ్యమా? తొరగా రమ్మంటే' అని రోటిలోని కక వాడుతలో డబ్బు తీసి మిముగ్గా లెక్క పెట్టుకొంటుంది.

"ఈ మండకి పెయ్యలేపోతన్నా ... డబ్బు లిండోడున్నా... తేరగా ఎవడు బెడ్తాడు. ఎవడి తాత గాడి సొమ్మని ఈడుంది? మజ్జాన నా కొచ్చి పడింది కుమ్మ." గుడ్డ సంచి విదిలిస్తూ అనుకొంటున్నది. నాగయ్య ఒక చెవి ఈ మాటలు వినీ విననట్లుగా రమణను నవ్విస్తున్నాడు.

"దొరగోరు, పిలగాడు జాగర్త. ఆటల బావుల్లో పడి ఆడి అజ మరచి పొయ్యేవు. జాగర్త. కుంచే చెపుతున్న" అన్నది. రమణ తల్లి దగ్గరకు పోడానికి ఏడుపు సాగించాడు. నాగయ్య ఎత్తుకొని బుజ్జగిస్తున్నాడు.

"ఉండ్రా ముడుస్తపోడా. నేను సాటాలికి బోటల్లా" అన్నా ముందుకు సాగిపోతున్న కటమ్మ.

అత్తకు కోపంగా ఉన్నప్పుడు ఎట్లా మాట్లాడుతుందో నాగయ్యకు అనుభవమే: 'దొంగోడా!' అన్న రోజున ఏదో విధంగా తనకు మూడిందన్న మాటే! తానేం చేయగలడు? అత్తకు ఎందుకు కోపం వస్తుందో, ఎందుకు విసుగు కలుగుతుందో ఏమన్నా తెలిసి చస్తేగా' ఈ రోజు ఏమవుద్దో! ఆ దేవుడే ఉంటేడు. మనసులో అనుకున్నాడు నిన్నటి చీపురు దెబ్బలను గుర్తుకు తెచ్చుకొంటూ. తలుపేసి, గొళ్ళెం పెట్టి, రమణను ఎత్తుకొని వాకిళ్ళు దాటి బజారులోకి వచ్చాడు. పిల్లలు గోలీ కాయల ఆట ఆడుతున్నారు.

నాగయ్య ఆటను కొంచెం సేపు చూసి ముందుకు నడిచాడు. వెంకట్రాయుడు ఇంటి అరుగు మీద నుంచి పిల్లలు మందు పోసిన ఇసుకలో చూస్తున్నారు ఉత్సాహంగా. ఇంటి ముందున్న గంగరావి చెట్టు క్రింద పిల్లలు కంది పండులు విరుచుకొచ్చి పచ్చి కందికాయలు తింటున్నారు. చంకలోని రమణ ఆ కాయలకోసం ఎగబడ్డాడు.

"ఒరే! యెంకా! ఓ పండియ్యరా! నా బాబేడు స్తున్నాడు. నేను రేపు నాలుగిత్తారా!" అన్నాడు నాగయ్య.

"నేనూ రేపే ఇత్తాలే... పోరా పెద్ద మోస గోడివి" అన్నాడు ఎంకడు. వాడి మాటలకు ప్రక్కన ఉన్న పిల్లలు పకాలున నవ్వారు.

"సర్లేరా పెట్టవాయాలా" అని ముందుకు నడిచాడు నాగయ్య. కోటి బంగారు పువ్వులు రాశీభూతమైనట్లుగా మెరుస్తూ కర్మసాక్షి అస్తమిస్తున్నాడు. పడమటి దిక్కు రంగు రంగుల్లో సింగారించుకొంది.

డొంకదారి వెంబడి నాలుగు ఫర్లాంగులు నడిచి పెద్ద వేడిచెట్టు వద్ద ఆగి పైకి చూశాడు. చిటారుకొమ్మల్లో పళ్ళు ఉన్నట్టున్నాయి.

"రమణబాబూ! కాసేపు ఉంచోరా ... కోస్తా నేరేడుపళ్ళు ... గంగరావి పళ్ళకంటే యీ చెట్టుకి ... ఇరుగో ... అక్కడే ... కదలొద్దా ... వంచో ... సరేనా ... పిటికెలో దిగేస్తా ... ఎదవ కంది కాయలకన్నా రుచియ్యే సూరిబాబు" అని చెప్పి చెట్టు ఎక్కాడు. చిటారుకొమ్మల్లో ఉన్న నేరేడుపళ్ళు జేబులో వేసుకొన్నాడు. జేబు నిండా కద్దామనే ఆశతో కోస్తూనే ఉన్నాడు.

ఇంతలో చెట్టు మొదలు దగ్గర కదులుతున్న చీమల్ని చూస్తూ చిన్నారి రమణ వాటి సంగతి చూద్దాం అన్నట్లు చెయ్యి పెట్టాడు. వాడి సంగతి చూద్దాం అన్నట్లుగా ఒక గండు చీమ మొండి పట్టు పట్టింది. రమణ 'బేర' మన్నాడు. చెట్టు మీదున్న నాగయ్యకు గుండె ఆగినంత పనయ్యింది.

"వస్తున్నారా బాబూ" అని చటుక్కున క్రిందికి దిగడానికి ప్రయత్నించి, చెట్టు దిగేటప్పటికి ఉగ్ర రూపంలో కటమ్మ పిల్లగాణ్ణి ఎత్తుకొని నాగ

యెత్తు తినేటట్లు చూస్తున్నది. ప్రక్కన చుక్కమ్మ చూస్తూ శోకించాలి ఉంది. రమణ వ్రేలి నుండి కొద్దిగా రక్తం చాల కనబడగానే శివాలెత్తినట్లు ఊగిపోతూ లేచి కోటమ్మ.

"దిక్కుమాలినోడ! పిలగాణ్ణి ఈ సందేం ఇట్టెం దుకు దెచ్చావురా? పాము పుట్టా కుడితే నీదేం పోయింది రా వాడు సచ్చిపోడా! నీ ఇంటు తగిలిపో...— రానింకా. ఆయన్ని ఇంటికి రానియ్య. పిల్ల సంపిచ్చి పారేస్తా. వచ్చావు ... కొంపకి శని పట్టుకుంది. పో ... ఇంటికి పో ... పెస్తా" అంటూ 'మూస్తివిగా చుక్కమ్మా ఆనాడి పస్ల ... నువ్వే చూస్తున్నావుగా! యింకేణ్ణం చెయ్యాలో చెప్పు నువ్వే అన్నది కోటమ్మ.

"అత్తా. . .మరే. . .కందికాయలని. . . యేడు త్తుంటే ఈడకి తీసుకొచ్చానత్తా. . ." నసుగు తున్నాడు నాగయ్య.

"కోటమ్మొదినా!. . .నే జెప్పలా? యాడుండే వస్తువ ఆడుండాలని. . .కాలికి గాని సెప్పురాకుంటే... పారెయ్యాల. . ఇంక. . .పో, అన్నది చుక్కమ్మ.

కోటమ్మ, చుక్కమ్మ ముందు నడుస్తుంటే నాగయ్య వెనక దోషిలా నడుస్తున్నాడు. కోటమ్మ ఏవో సంగతులు నీకరువు పెడుతున్నది. అన్నీ నాగయ్యపైన అభియోగాలే! చుక్కమ్మ కోటమ్మకి హితబోధ చేస్తున్నది.

చీకటి దొంగలా నక్కి నక్కి లోకంలోకి ప్రవేశిస్తున్నది. అన్ని చుక్కలకన్నా ముందు బైట పడ్డ ధ్రువతార చీకటిని చూసి ముసిముసిగా నవ్వు తున్నట్లనిపిస్తున్నది.

ఇంట్లో నాగయ్య ఒళ్ళు హూనం అయిపోయింది. నాగయ్య ఏడుస్తుంటే రమణ కెవ్వు మన్నాడు. కోటమ్మ కసి ఒక పట్టాన ఆగలేదు. కుక్కి మంచంలో పండుకుని కన్నీటి చుక్కల్ని, చుక్కల లెక్కలో సరి చూసుకున్నాడు. అన్నానికి లేపనే లేదు కోటమ్మ ఉద్దేశపూర్వకంగా.

రాత్రి తొమ్మిది గంటలకు వచ్చిన రాఘవయ్య ఎప్పుడూ లేనంత సంతోషంగా ఉన్నాడు. అందుకు కోటమ్మ నిరుత్సాహపడింది. రాఘవయ్య స్నానం చేసి, అన్నం దగ్గర కూర్చున్నప్పుడు కదిపింది చిల వలు పలవలు అల్లి అసలు విషయాన్ని.

"మీదారేంటోసిండో తెలుసునా? పిల్లోణ్ణి ఎత్తుకెళ్ళి దెయ్యాల డొంక కాడ వదిలేసిండు, వాడప్పలు ఈడ ఉండ్నే వద్దు. . .పంపిచ్చెయ్య ఏడకన్నా. . . ఆడి మూలకంగా కొంపకి శని పట్టుకుంది."

అన్నం ముద్ద కలిపిన రాఘవయ్య ఆగిపోయాడు.

"ఏంటే? శని పట్టుకుందా? ఆడిమూలకం గానా?"

"ఆఁ. . . శనిగాకపోతే గనిగడ్డొచ్చి పడ్డదా?"

"సుక్కమ్మగాని జెప్పిందా. . .ఈ మాటలు. . "

"సుక్కమ్మకేం పట్టింది? నాకు దెలవదా?"

"ఏంటే. . .నీకు దెల్సిందీ? ఆడెంత జాగర్త పరుడో నువ్వు, నాకు జెప్పక్కర్లేదే సుబ్బయ్య కూతురా! అన్నీ తెల్సే నాకు!"

"మజ్జిలో . . మా బాబేందుకు?" నిష్ఠూరంగా అన్నది.



చిత్రం : గోలి శంకరరావు — (హైదరాబాద్)

"నీ బాబు. . . నీ యన్నోళ్ళు. . .ఈడికన్నా ఏం గొప్పోళ్ళనో!"

"ఆళ్ళకీ. . .ఈ బికారోడికి పోలికా? బాగానే ఉంది సంబడం."

"ఏయ్! నోరు పారేసుకోబాకే. . . అసవ సరంగా. . .ఈడు బికారోడు కాదే. . .షావుకారే. . నీకు తెలవదు గాని. . ."

"ఒయబ్బో! ఈడొక సావుకారు! మనం లచ్చాధి కార్లం! భలే ఉంది వరస! ముందు బువ్వ తిను. . . ఈ దొర సావుకారైతే మన మీదబడి బతకడం ఎందుకంట!?"

"తింటాలే గాని. . .ఎవుడి సొమ్ము ఎవడు తింటన్నాడో తెలవదే నీకు! ఆకుదోట కవులు సొమ్ము యెవరిచ్చారే? నీ బాబిచ్చాడా? నీ యన్నోళ్లిచ్చారా? కాళ్ళు అరిగేటట్టు తిరిగితే మొండి సెయ్యి సూపించారు. గదె చివరకు లాగుబోతు నాయాళ్ళు. . మీ వోళ్ళకి బుద్ధి, బుర్ర, మాట మీద నిలబడ్తం యావన్నా ఉందా? యెదవలు. . .సన్నాసులు. ."

"మా వోళ్ళ దగ్గర సొమ్ము లేదు అప్పుడుకి. . . అయినా సత్తెం దగ్గర అప్పు దెస్తివిగా! మజ్జిలో ఈడి గోలెందుకూ? ఆళ్ళని ఉత్త పున్నేనికి బూతులు తిట్టడం ఎందుకు? ఈ రోజు మరీ మండి పోతుందావే. . ." అని ముఖం తిప్పుకున్నది.

"అప్పుడు ఆట్టా చెప్పి రావయ్య దగ్గర తెచ్చా నని. . .ఆ రెండువేలు నాగయ్య సొమ్మేనే! ఆళ్ళూరులో ఆడికి తాత దొర పొమి రాసిన ఇళ్ళ స్థలం అమ్మేసి కవులు గట్టాల్సొచ్చింది. . ."

"నిజంగా!" కోటమ్మ ఆశ్చర్యానికి అవధులు లేవు.

"నే నబద్ధం చెప్తానుకుంటున్నావా? ఆడ్ని నువ్వు సరింగా సూట్టం లేదని తెల్పుకున్నాక ఈ మాట బైట పెట్టాను. లేకుంటే నీకు జెప్పే అవసరం లేదు ... తెల్సా?"

దీపం బుడ్డి వెలుగులో కోటమ్మ ముఖంలో 'అబో' చనా రంగులు! కొంత పశ్చాత్తాపం పుట్టింటికి, అన్నల ఇవ్వని పుట్టి దాశలతో కాళ్ళు అరిగేటట్టు తిరిగిన రోజులు, వెంగడు, పెళ్ళాం పలిస్తి చిత్తం లేక ఎట్టా ఈ గండం గట్టెక్కాలి? అని దిగులు పడిన దినాలు గుర్తు వచ్చాయి.

"సరే, నాగయ్య మూలంగా శని పట్టుకొం దన్నావ్! ఒప్పుకుందాం! ఎవురికైనా శనిగాడికి బంగారం పురుగు కనబడుద్దా తోటల?"

కోటమ్మ మాట్లాడలేదు ఆలోచనల బరువుతో.

"మన నాగులుకే కనబడ్డది గదే, ఈ రోజు మన పెడకల్లో బంగారప్పురుగు!"

"నాగయ్యకే ... బంగారప్పురుగే!? నిజంగా!?" గుండెల మీద చేతులు వేసుకొన్నది. అవధిలేని ఆశ్చర్యం... కన్నుల్లో నీళ్ళు.

"అవునే—ముందర నాగయ్యకే అగబడింది. నెమ్మదిగా వచ్చి బిల్చి చూపిండు. ధగధగా మెరిసి పోతంది ... ఆడి కళ్ళు బంగారు కళ్ళు గదే—ఈ రోజే మన కళ్ళీ, పొగడా ఆకులు రెట్టింపు ధర పలికినయ్య తెల్సా? ఇప్పుడైనా ఆడు అదృష్టవంతు డని, ఆడి మూలంగా మనం సుఖంగా ఉన్నామని మతిలో ఉంచుక ... ఆళ్ళల మాట విని ఆడిమీద పడకాక. తోట ఆజ జూట్టంలో ఎంత గట్టోడో నీకేం దెలుసే యెర్రిమొగమా?" అని మూర్ఛ నోట్లో పెట్టుకొన్నాడు.

కోటమ్మ తలలో ఎన్నో భావ ప్రకంపనాలు పాము ఎత్తిన పడగ దించినట్లుగా, ఉవ్వెత్తుగా లేచిన కోపం, కసి మనసులో నమసిపోయాయి.

"ఇంకోమాట. ఆణ్ణి నువ్వు సరింగా సూట్టం లేదని అందరూ అనుకొంటున్నారే—ముందు ఆట్టా సూసిన దానివి. ఇప్పుడు ఎందుకు మారావో తెలవటం లా ... ఇకనైనా బుద్ధి మార్చుకో... ఇంతకీ నాగయ్య బువ్వ దిన్నాడా? అరెరే...ఈ రోజు తన్ని ఉంటావ్— బువ్వ పెట్టి ఉండవ్. నాకు దెల్పు—వల్లగాదంటే సెప్పు. రేపే నాగుల్ని పంపేస్తా—యాడైనా మా రాజులా బతుకుతాడు—నీ యబ్బలాటోళ్ళ కూలీలుగా పెట్టుకొని."

"ఊఁ... భలేవోళ్ళే. ఏదో తెలవక, చెప్పుడు మాట విని అన్నాగాని, ఆ డెక్కడికి పోతాడు? అట్నెందుకు గాని? ఆణ్ణాదిరి రమణ ఉంటా డేంటి?" పైటతో కళ్ళు తుడుచుకున్నది.

రాఘవయ్య గుండెలోని బరువు తగ్గింది.

కోటమ్మ లేచి నాగయ్య పండుకొన్న మంచం దగ్గరకు వెళ్ళి "ఒరే నాగులా. లేరా బాబు. బువ్వ తిందువుగాని ... లే..." అన్నది. ఆ గొంతు గాద్గదికంగా, ఆర్ద్రంగా ఉంది. మంచం పట్టె మీద కూర్చుని సున్నితంగా నాగయ్య వీపు నిమిరింది. ఆ స్పర్శలో మమతను, వాత్సల్యాన్ని చవి చూశాడు నాగయ్య. ఆ దృశ్యం గుండెలో పండుగ చేసింది రాఘవయ్యకు.

ఆ సమయాన నాగయ్య మనసులో మధ్యాహ్నం లేత తమలపాకులపైన కనబడ్డ బంగారం పురుగు మెరిసినట్లైంది. తృప్తిగా కళ్ళు మూసుకొన్నాడు. ఆ నిర్మలమైన కళ్ళల్లో తమలపాకులు బంగారు ఆకులై, అత్త మనస్సు మెత్తని తమలపాకులా మారిన ఇంకో తియ్యని దృశ్యం కనబడింది. *